ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ ముగింపు వేడుకల పోస్టర్ ఆవిష్కరణ

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య తదితరులు

సైదాబాద్, డిసెంబర్ 12 : ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ ముగింపు వేడుకల పోస్టర్‌ను గురువారం దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య మలక్‌పేటలోని వికలాంగుల కార్పొరేషన్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రతి దివ్యాంగుడికి పింఛన్ ఇప్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చిస్తానన్నారు. అదే విధంగా పింఛన్‌ను పెంచేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇందిరా దివ్యాలంగుల సేవా సంఘం అధ్యక్షుడు బొబ్బలి రవీందర్‌రెడ్డి, కార్యదర్శి బి. రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

సైదాబాద్, డిసెంబర్ 12 : విద్యార్థుల సమస్యలను పరిష్కరించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్లను ముట్టడిస్తామని తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కూరెళ్ల మహేశ్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రభుత్వం విద్యార్థులకు చెల్లించాల్సిన పెండింగ్ బకాయిలను సకాలంలో ఇవ్వడంలేదని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టకపోవడంతో హాస్టళ్లలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఏడాది కాలంగా సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల విద్యార్థుల పట్ల వ్యవహరిస్తున్న తీరును తాము తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరవాలని ఆయన సూచించారు.

విద్యార్థులు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

క్రీడలను ప్రారంభించి మాట్లాడుతున్న ఇన్‌చార్జి ఎంపీడీఓ గీత

కందుకూరు, డిసెంబర్ 12 : విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని ఇన్‌చార్జి ఎంపీడీఓ గీత తెలిపారు. మండలంలోని నేదునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్‌లో గురువారం ఆమె సీఎం కప్-24 క్రీడలను ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడాల్లో రాణించాలని కోరారు. ఆసక్తి ఉన్న విద్యార్థులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు. మండల పరిధిలోని వివిధ పాఠశాలల నుంచి 18 వాలీబాల్ జట్లు, 12 కబడ్డీ జట్లు, 8 కోకో జట్లు పాల్గొన్నాయి. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గంగుల శమంతాప్రభాకర్‌రెడ్డి, పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్‌శర్మ, పీఈటీలు అబ్దుల్లా, మల్లేశ్వరి, స్వామి, భాస్కర్, జావిద్, శేఖర్, ఉపాధ్యాయులు విజయ, మోహన క్రిష్ణ, బషీర్, కరుణాకర్, కౌసల్య, గ్లోరీ, శాంతకుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.

16 నుంచి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక

బడంగ్‌పేట, డిసెంబర్ 12 : ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ఈనెల 16 నుంచి జరుగుతుందని బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సరస్వతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్లలో అధికారులు పర్యటిస్తున్నారని, వారికి తమ ఇల్లుకు సంబంధించిన డాక్యుమెంట్లు అందజేయాలని పేర్కొన్నారు. ఇంటి పన్ను రశీదులు, తదితర వాటిని అందజేయాలని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

సైదాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఏసీపీ తనిఖీలు

పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న ఏసీపీ వెంకన్ననాయక్

సైదాబాద్, డిసెంబర్ 12 : సైదాబాద్ పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఏసీపీ వెంకన్ననాయక్ తనిఖీలు నిర్వహించారు. పోలీస్‌స్టేషన్ ఆవరణలో గ్రీనరీ, పరిశుభ్రతను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని సిబ్బందిని అదేశించారు. అండర్ ట్రయల్ కేసుల పెండింగ్ ఫైళ్లను పరిశీలించి వాటిని సమీక్షించి, నేరారోపణలను నిర్ధారించడానికి న్యాయస్థానం ఎదుట సాక్షులను హాజరుపర్చాలని కోర్టు డ్యూటీలు నిర్వహిస్తున్న సిబ్బందికి సూచించారు. సిబ్బంది పనితీరుపై ఏసీపీ సంతృప్తి వ్యక్తం చేశారు. అంతకుముందు ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్ నాయకత్వంలో సిబ్బంది పరేడ్ నిర్వహించారు. ఇన్‌స్పెక్టర్ కె. రాఘవేందర్, డీఐ ఆనంద్, ఎస్సైలు సాయికృష్ణ, శివశంకర్, ఏఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

యూజీసీ నెట్ పేపర్ - 1 పరీక్షకు ఉచిత శిక్షణ

కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ సీవీ రంజని

ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబర్ 12: ఉస్మానియా యూనివర్సిటీ హ్యూమన్ క్యాపిటల్ డెవలప్‌మెంట్ సెంటర్ (హెచ్‌సీడీసీ) ఆధ్వర్యంలో యూజీసీ నెట్ పేపర్- 1 పరీక్షకు ఉచిత శిక్షణా కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. సీఎఫ్ఆర్‌డీ భవనంలోని ఈ క్లాస్‌రూంలో నిర్వహించిన శిక్షణ ప్రారంభోత్సవంలో హెచ్‌సీడీసీ డైరెక్టర్ ప్రొఫెసర్ సీవీ రంజని, కోఆర్డినేటర్ డాక్టర్ పి. మురళీధర్‌రెడ్డి, ఓయూ సివిల్స్ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ కొండా నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ .. నెట్ పరీక్షకు సిద్ధమయ్యే విద్యార్థులకు ఈ శిక్షణ ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు. విద్యార్థుల విద్యాప్రమాణాలను మెరుగుపరచడంతోపాటు వారి లక్ష్యాలను సాధించేందుకు ఉపయోగపడుతుందని చెప్పారు. శిక్షణకు విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

ఎంఎంఎస్ పరీక్షా తేదీలు ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబర్ 12: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని మాస్టర్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ (ఎంఎంఎస్) కోర్సు పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఎంఎస్ రెండో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను వచ్చే నెల 3 నుంచి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

ఓయూ ఫ్యాకల్టీ ఆఫ్ ఎడ్యుకేషన్ డీన్‌గా ప్రొ. లక్ష్మీకాంత్ రాథోడ్

ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబర్ 12: ఉస్మానియా యూనివర్సిటీ ఫ్యాకల్టీ ఆఫ్ ఎడ్యుకేషన్ డీన్‌గా ప్రొఫెసర్ లక్ష్మీకాంత్ రాథోడ్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆయనకు ఓయూ వీసీ ప్రొఫెసర్ ఎం. కుమార్ నియామక పత్రం అందజేశారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగానికి చెందిన ఆయన ఇంతకుముందు పాలమూరు యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్‌గా సేవలందించారు. ఆయన గతంలో ఓయూ ఫిజికల్ డైరెక్టర్, ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల ప్రిన్సిపాల్, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం హెడ్, బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్, ఐయూటీ సెక్రెటరీ, నిజాం కళాశాల ప్రిన్సిపాల్, తదితర బాధ్యతలు నిర్వర్తించారు. ఉస్మానియా యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ (ఔటా)లో క్రియాశీలకంగా పనిచేయడంతోపాటు కార్యవర్గంలో వివిధ పదవులకు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అధ్యాపకులు, అధికారులు, విద్యార్థి నాయకులు అభినందించారు.

యూటీఎఫ్ మహాసభలను విజయవంతం చేయాలి

కందుకూరులో పోస్టర్ ఆవిష్కరిస్తున్న యూటీఎఫ్ నాయకులు

కందుకూరు, డిసెంబర్ 12 : టీఎస్ యూటీఎఫ్ రంగారెడ్డి జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం మండలాధ్యక్షుడు రవి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ బుగ్గరాములు తెలిపారు. మండలకేంద్రంలో గురువారం మహాసభల వాల్ పోస్టర్‌ను స్థానిక యూటీఎఫ్ నాయకులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈనెల 14,15 తేదీల్లో షాద్‌నగర్‌లో మహాసభలు జరుగుతాయన్నారు. 14న బహిరంగ సభ, 15న ప్రతినిధుల సభ ఉంటుందని పేర్కొన్నారు. ఈ సభల్లో ప్రభుత్వ విద్య, ప్రాధాన్యత అనే అంశాలపై చర్చ ఉంటుందని చెప్పారు. ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి, ఎమ్మెల్యే వీరపల్లి శంకర్ హాజరువుతారని పేర్కొన్నారు. అనంతరం జిల్లా నూతన కమిటీ ఎన్నిక ఉంటుందని, మండలంలోని యూటీఎఫ్ ఉపాధ్యాయ ప్రతినిధులు మహాసభల్లో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో యూటీఎఫ్ మండల కార్యదర్శి ఈశ్వర్, నజీర్, చెన్నయ్య, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు అరెస్ట్

సిటీబ్యూరో, డిసెంబర్ 12 (నమస్తే తెలంగాణ): ద్విచక్ర వాహనంపై తిరుగుతూ గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు యువకులను ఆబ్కారీ ఎస్‌టీఎఫ్ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. ఎస్‌టీఎఫ్ ఈఎస్ అంజిరెడ్డి కథనం ప్రకారం.. మలక్‌పేట అక్బర్‌బాగ్ ప్రాంతానికి చెందిన మహ్మద్ జుబేర్, సయ్యద్ జహంగీర్ స్థానికంగా ద్విచక్రవాహనంపై తిరుగుతూ గంజాయి విక్రయిస్తున్నారు. సమాచారం అందుకున్న ఎస్‌టీఎఫ్ పోలీసులు నిందితులను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని అరెస్టు చేశారు.

వారి వద్ద 3.745 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తం కేసును మలక్‌పేట ఎక్సైజ్ పోలీస్ అధికారులకు అప్పగించారు.

ఒకటి, 3వ శనివారం కవి వారం

రవీంద్రభారతి, డిసెంబర్ 12 : రచయితలు, కవులు, సాహిత్యవేత్తలను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ప్రతి నెలలో ఒకటవ, 3వ శనివారం కవి సమ్మేళనం, పుస్తక సమీక్షలు, సాహిత్యప్రసంగాలు, పుస్తకావిష్కరణ ఉంటాయని సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ నామోజు బాలాచారి తెలిపారు. పుస్తకావిష్కరణ చేసుకోవాల్సిన వాళ్లు వారం ముందుగా కార్యాలయంలో సంప్రదించి వివరాలు తెలుసుకోవచ్చునని తెలిపారు. కవిసమ్మేళనం, ఇతర సాహిత్య కార్యక్రమాల్లో సాహితీవేత్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమానికి శనివారం అని పేరు పెట్టినట్లు ఒక ప్రకటనలో కార్యదర్శి బాలాచారి తెలిపారు.

అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించండి

చలో ఇందిరాపార్కు కార్యక్రమానికి బయల్దేరి వెళ్తున్న అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలతో సీఐటీయూ మండల కార్యదర్శి బుట్టి బాల్‌రాజ్

కందుకూరు, డిసెంబర్ 12 : అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ మండల కార్యదర్శి బుట్టి బాల్‌రాజ్, మహేశ్వరం మండల కన్వీనర్ శేఖర్ తెలిపారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల చలో ఇందిరాపార్కు కార్యక్రమానికి గురువారం కందుకూరు నుంచి పెద్ద ఎత్తున అంగన్‌వాడీలు బయల్దేరి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కాంగ్రెస్ నాయకులు ఎన్నికల్లో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలన్నారు. టీచర్లకు రూ. 18 వేలతోపాటు పర్మినెంట్ చేసి, ఎల్ఐసీఎఫ్ సౌకర్యం, పదవీ విరమణ బెనిఫిట్స్ అందించాలని కోరారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. హామీలను విస్మరిస్తే పుట్టగతులుండవన్నారు. వివిధ గ్రామాల అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్పస్వామి మహాపడిపూజ

ఎల్బీనగర్, డిసెంబర్ 12 : అయ్యప్పస్వామి మహా పడిపూజ గురువారం స్థానిక ఫంక్షన్ హాల్‌లో కొత్తపేటకు చెందిన తోట శ్రీనివాస్ యాదవ్, తోట ప్రసాద్‌యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. అయ్యప్ప మాలధారుల భక్తిపాటలు, భజనలతో ఆ ప్రాంతమంతా భక్తి వాతావరణం నెలకొంది. గురుస్వాములు పోలం నగేశ్‌యాదవ్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో గురుస్వాములు పొలం విజేందర్‌యాదవ్, ప్రసాద్ యాదవ్‌తోపాటు సంతోష్‌యాదవ్, సాయి యాదవ్, శ్రీశైలంయాదవ్, రఘుయాదవ్, రాముయాదవ్, గోపాల్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర గొప్పది



ఉద్యోగ విరమణ పొందిన అర్జున్‌రెడ్డి దంపతులను సన్మానిస్తున్న యూటీఎఫ్ నాయకులు

చంపాపేట, డిసెంబర్ 12 : విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య అన్నారు. చంపాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు కుకుడాల అర్జున్‌రెడ్డి ఉద్యోగ విరమణ సందర్భంగా బుధవారం రాత్రి కర్మన్‌ఘాట్‌లోని ఓ ఫంక్షన్‌హాల్‌లో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్జున్‌రెడ్డిని శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ.. అర్జున్‌రెడ్డి పాఠశాలల అభివృద్ధి, విద్యాభివృద్ధి కోసమే కాకుండా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పోరాడారని అన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కే. గోపాల్ నాయక్, వెంకటప్ప, జగన్నాథం, కిసన్ చౌహాన్, శంకర్‌నాయక్, శ్యామల, కల్పన తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలి

వైజ్ఞానిక ప్రదర్శనను తిలకిస్తున్న కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి

మల్లాపూర్, డిసెంబర్ 12 : వైజ్ఞానిక ప్రదర్శనల ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయవచ్చునని కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి అన్నారు. మల్లాపూర్ డివిజన్ పరిధిలోని కస్తూర్బా పాఠశాలలో గురువారం నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు తయారు చేసిన వివిధ నమూనాలను పరిశీలించారు. పాఠశాల కరస్పాండెంట్ ఇంతియాజ్ బేగం, చైర్మన్ మహ్మద్ ఇస్మాయిల్, నాయకులు ఎస్వీ శివకుమార్, ప్రవీణ్, రాజు యాదవ్, శ్రవణ్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉప్పల్‌లో చెప్పుల దొంగ

- వందకుపైగా ఇండ్లలో చోరీ
- ఎర్రగడ్డలో విక్రయం
- స్థానికులకు చిక్కిన భార్యాభర్తలు

ఉప్పల్, డిసెంబర్ 12: నగలు, బైక్‌లు, డబ్బులు చోరీ చేస్తున్న దొంగలను చూస్తుంటాం. కానీ చెప్పులు చోరీ చేస్తూ ఓ భార్యాభర్తలు స్థానికులకు పట్టుబడ్డారు. ఈ ఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రామంతాపూర్‌లో జరిగింది. పోలీసులు,బాధితుల కథనం ప్రకారం.. రామంతాపూర్ వాసవీనగర్‌లో నివాసం ఉంటున్న మల్లేష్, రేణుక భార్యాభర్తలు. వీరు గతకొంతకాలంగా చెప్పులు చోరీ చేస్తున్నారు.గత రెండు నెలలుగా సుమారు వందకు పైగా ఇండ్లలో చెప్పులు చోరీ చేసినట్లు గుర్తించారు. చెప్పుల చోరీలపై నిఘాపెట్టిన కాలనీవాసులు చెప్పులు చోరీ చేస్తున్న భార్యాభర్తలను పట్టుకున్నారు. ఈ మేరకు గురువారం వారిని పోలీసులకు అప్పగించారు. చోరీ చేసిన చెప్పులను ఎర్రగడ్డలో తక్కువ ధరకు విక్రయిస్తున్నట్లు గుర్తించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

వెయిట్ లిఫ్టింగ్‌లో ఎన్ఆర్ఈసీ విద్యార్థి ప్రతిభ

విశ్రుతను అభినందిస్తున్న కళాశాల కార్యదర్శి త్రిశూల్‌రెడ్డి, తదితరులు

మేడ్చల్, డిసెంబరు 12: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థిని వెయిట్ లిఫ్టింగ్‌లో జాతీయ స్థాయిలో ప్రతిభ చూపింది. కళాశాలకు చెందిన సీఎస్ఈ ప్రథమ సంవత్సరం విద్యార్థిని విశ్రుత ఇటీవల పశ్చిమబెంగాల్‌లో ఇండియన్ పవర్ లిఫ్టింగ్ సమాఖ్య ఆధ్వర్యంలో జరిగిన పోటీల్లో పాల్గొని, 69 కేజీల విభాగంలో ద్వితీయ స్థానం సాధించింది. ఈ సందర్భంగా కళాశాల కార్యదర్శి త్రిశూల్ రెడ్డి, కోశాధికారి త్రిలోక్ రెడ్డి, ప్రిన్సిపల్ లోకనాథం, అధ్యాపకులు అభినందించారు.

మున్సిపల్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

ఘట్‌కేసర్‌లో మున్సిపల్ కార్మికుల సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు రవిచంద్రన్

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 12: మున్సిపల్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ అవుట్ సోర్సింగ్ వర్కర్స్ యూ నియన్ రాష్ట్ర అధ్యక్షుడు కేరవిచంద్రన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఘట్‌కేసర్ పట్టణంలోని మహిళా సంక్షేమ భవన్‌లో గురువారం జరిగిన ఘట్‌కేసర్ మున్సిపల్ కార్మికుల జనరల్ బాడీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని 51 పంచాయతీలను మున్సిపాలిటీల్లో విలీనం చేశారన్నారు. అక్కడ పని చేస్తున్న కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం లేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని,కనీస వేతనంరూ.26వేలు ఇవ్వాలని,కాంట్రాక్ట్, అవుట్ సోర్సిం గ్ విధానాన్ని రద్దు చేయాలని, ఘట్‌కేసర్‌లో ఈఎస్ఐ డిస్పెన్సరీని ఏర్పాటు చేయాలని, విలీన పంచాయతీల కార్మికులకు మున్సిపల్ విధి విధానాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు జయచంద్ర, ఈశ్వర్, మహిళలు పాల్గొన్నారు.

మున్సిపల్ యూనియన్ కమిటీ ఎన్నిక

ఘట్‌కేసర్ పట్టణంలో జరిగిన సమావేశం అనంతరం మున్సిపల్ కార్మిక సంఘం ఎన్నిక జరిగింది. గౌరవ అధ్యక్షుడిగా లొట్టి ఈశ్వర్, అధ్యక్షులుగా సువర్ణ,ఉపాధ్యక్షులుగా శ్రావణి, శోభ, భూపాల్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శ్రీ రాములు, ప్రధాన కార్యదర్శిగా ఎం. రాంచందర్, సహా య కార్యదర్శులుగా రాం కుమార్, గణేశ్, నరేశ్, కోశాధికారులుగా అరుణ, లక్ష్మి, భారతమ్మ, ఆర్గనైజర్స్ రాజు, వినయ్, ముఖ్య సలహాదారులు గాస మల్లేష్, నర్సిం హ,బాలయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నల్సార్‌లో ఇద్దరు సీనియర్ ప్రొఫెసర్ల నియామకం

నియమితులైన సీనియర్ ప్రొఫెసర్లు

శామీర్‌పేట, డిసెంబర్ 12: నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం జనవరి 2025 నుంచి ప్రారంభమయ్యే సెమిస్టర్స్‌కు సిద్ధమవుతోందని నల్సార్ న్యాయ విశ్వ విద్యాలయం వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ శ్రీకృష్ణదేవరావు అన్నారు. ఈ సందర్భంలో ఇద్దరు సీనియర్ ప్రొఫెసర్లు డాక్టర్ టీవీఎస్ఎన్ ప్రసాద్, డాక్టర్ సీతారామం కాకరాలను విశ్వ విద్యాలయం చేయడం జరిగిందని ప్రకటనలో తెలిపారు. నల్సార్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ శ్రీకృష్ణ దేవరావు మాట్లాడుతూ.. ఈ రెండు నియామకాలు నల్సార్‌లో విద్యా ప్రపంచానికి న్యాయశాస్త్రం, మానవ హక్కులు, పబ్లిక్ పాలసీ రంగాల్లో బోధన, పరిశోధన రంగాల వికాసానికి అభివృద్ధికి తోడు పడుతాయన్నారు. డాక్టర్ టీవీఎస్ఎన్ ప్రసాద్ మాజీ ఐఏఎస్ అధికారి, అర్థశాస్త్ర నిపుణుడు, హర్యానా రాష్ట్రానికి మాజీ చీఫ్ సెక్రటరీగా, స్టేట్ ఫైనాన్స్ సెక్రటరీగాను పనిచేశారన్నారు. ప్రొఫెసర్ కాకరాల సీతారామం నల్సార్ సీనియర్ ప్రొఫెసర్‌గా రాజనీతి శాస్త్రంలో పని చేస్తారన్నారు.

డివిజన్‌లో కాలనీల అభ్యున్నతికి కృషి చేస్తా..

సమస్యలు పరిశీలిస్తున్న కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్

ఉప్పల్, డిసెంబర్ 12: డివిజన్ అభ్యున్నతికి తోడ్పాటు అందిస్తున్నామని నాచారం కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ అన్నారు. నాచారం డివిజన్‌లోని కాలనీలలో గురువారం కార్పొరేటర్ పర్యటించారు. ఈసందర్భంగా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ తిరుమల టవర్ నుంచి శాంతి గార్డెన్స్ వరకు మంజూరు చేసిన రోడ్డు పనులు కాంట్రాక్టర్ చేయడంలేదని కాలనీవాసుల ఫిర్యాదు మేరకు పర్యటించామన్నారు. త్వరలోనే సమస్య లు పరిష్కరిస్తామన్నారు. డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, ముత్యంరెడ్డి, కట్ట బుచ్చన్న , విఠల్ యాదవ్, దాసరి కర్ణ, కిట్టు, సత్యం, రహీం, అదిల్, మురళి, వెంకటేష్, వర్క్‌ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

'బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించేందుకు కృషి'

ఘట్‌కేసర్‌రూరల్: ఘట్‌కేసర్ ప్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రభుత్వ పెద్దలను ఒప్పించి ప్రారంభించేలా కృషి చేస్తానని మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్య యాదవ్ తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కార్యాలయంలో గురువారం మాట్లాడుతూ 13 సంవత్సరాల ముందు ప్రారంభమైన బ్రిడ్జి నిర్మాణం మధ్యలోనే నిలిచి పోవటంతో అప్పటి మంత్రి మల్లారెడ్డి సహకారంతో 60 శాతంపైగా పనులు పూర్తి చేసినట్లు చెప్పారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవటంతో కాంట్రాక్టర్ చేతులెత్తేసి పనులు నిలిపివేసినట్లు చెప్పారు. దీంతోప్రభుత్వం ప్రతినిధులను ఒప్పించి కాంట్రాక్టర్‌తో అంగీకరింపచేసి పనులు ప్రారంభించేలా చేస్తామని చెప్పారు. తన పదవి కాలం పూర్తి అయ్యే లోపలే బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేయనున్నట్లు చెప్పారు.

చెత్త రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి

కుషాయిగూడలో సర్కిల్ శానిటరీ సూపర్‌వైజర్ సుదర్శన్‌ను సన్మానిస్తున్న అడిషనల్ కమిషనర్ రఘుప్రసాద్, డీసీ జగన్

చర్లపల్లి, డిసెంబర్ 12: గ్రేటర్‌ను చెత్తరహిత నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని జీహెచ్ఎంసీ గ్రేటర్ హెల్త్, శానిటేషన్ అడిషనల్ కమిషనర్ రఘుప్రసాద్ పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని కుషాయిగూడ గొల్ల శివయ్య ప్లాట్ వద్ద కెమెరా, మైక్ ఫీట్ ఏర్పాటు చేసి చెత్తను వేయకుండా మానిటర్ చేసి శుభ్రం చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్, జీహెచ్ఎంసీ స్వచ్ఛ భారత్ విభాగం అధికారి డాక్టర్ శంకర్‌లతో కలిసి ఆయన హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాప్రా సర్కిల్ పరిధిలో చెత్త వేసే ప్రాంతాలను గుర్తించి ఆరువై సీసీ కెమెరాలు, మైకులను ఏర్పాటు చేసి చెత్త డంపు చేయకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సర్కిల్ డిప్యూటి కమిషనర్ జగన్ మాట్లాడుతూ సర్కిల్‌లో చెత్తను ఏప్పటికప్పుడు తొలగించి చెత్త రహిత సర్కిల్‌గా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఇప్పటికే శానిటేషన్ విభాగంలో సర్కిల్‌కు నెంబర్ వన్ స్థానం దక్కిందని గుర్తు చేశారు.

కార